# స్వస్వరూప సంధానం

హృదయములో మునిగిపో శాంతితోన తడిసిపో
తలంపులను నిరోధించి మనసును హృదయములో ముంచి
నీవు నీవుగా నిలిచిపో నీ స్వస్థితిలో కరిగిపో ॥హృద॥

నీ జీవితకాలమంతా భోగమెంట పరుగిడినా
గారడి సాధనల కోసం నీ శక్తులన్ని ధారపోసినా
కైలాస వైకుంఠాల దివ్యశోభలు చూసి వచ్చినా
ఈ సృష్టిని దాటకుంటే నువు పూర్ణసుఖము పొందలేవు ॥హృద॥

లేనిదాన్ని లేనటులే ఉన్నదాన్ని ఉన్నటులే
చూడనంతకాలం నీకూ సుఖము ఎలా దొరికేనూ
జన్మజన్మల అజ్ఞానం ఎలా దగ్ధమయ్యేనూ
నీ మనసు నాశమైతేనే నీకు ముక్తి దొరికేనూ ॥హృద॥

నీ మనసు మాయాజనితం నీ దేహం మనోకల్పితం
నీకొచ్చిన కష్టసుఖాలూ నీ మనసు కల్పనలే
జగజ్జీవేశ్వర సహితం నీ మనసు సృష్టిలోనివే
సత్యమూ నిత్యమైనదీ నీ హృదిలోని బ్రహ్మమొక్కటే ॥హృద॥

ఈ పూజలూ జపాలూ ధ్యానాలు యాగాలూ
ఆత్మలయను తప్పించుటకై మనసు చేసే గారడులు
హృదయములో నిలిచివుండుటే నిత్యసత్యమైన శోధనా
దేహగతనేనును కూల్చి నీ స్వస్థితిలో నిను కలిపే సాధనా ॥హృద॥


**కె. సత్యనారాయణ మూర్తి**
రిటైర్డ్ టీచర్
సెల్ : 9912459239